క్లుప్తంగా

అప్రమత్తంగా ఉండాలి



వరి పంటను పరిశీలిస్తున్న చిన్నినాయక్

మిర్యాలగూడ: వరి పంటకు సోకుతున్న గోధుమ రంగు దోమల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాస్త్రవేత్త చిన్నినాయక్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో రైతులు సాగు చేసిన వరిపంటను పరిశీలించి మాట్లాడారు. గోధుమరంగు దోమ కనిపిస్తే వెంటనే పొలంలో వరి దుబ్బులు మొదలు వరకు తడిచేలా పెక్సలాన్ 94 ఎంఎల్ ఎకరానికి లేదా పైమెట్రోజిన్ 120గ్రాములు ఎకరానికి లేదా థయా మిథాక్సమ్ 100 గ్రాములు ఎకరానికి వారం రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఓ సైదానాయక్, ఏఈఓలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల కమిటీని రద్దు చేయాలి

గుర్రంపోడు: ఇటీవల నియమించిన బీఆర్ఎస్ మండల కమిటీని రద్దు చేసి అందరికీ ఆమోదయోగ్యమైన కమిటీని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం గుర్రంపోడులో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏకపక్షంగా మండల కమిటీ నియామకం తగదని, జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చొరవ తీసుకుని వారి సమక్షంలో కార్యకర్తల అభిప్రాయాల మేరకు మండల కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు.

రావణాసుర దహనానికి ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

దేవరకొండ: దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో రావణాసుర దహన కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ బుధవారం పరిశీలించారు. ఆయన వెంట ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రఘురాములు, ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్, శిరందాసు కృష్ణయ్య పాల్గొన్నారు.

కొబ్బరి చెట్లపై పిడుగు



ఎగిసిపడుతున్న మంటలు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామంలో బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పేరెళ్ల మహంకాళి, పత్తేపురం రమేష్‌ల నివాసంలో కొబ్బరి చెట్లపై పిడుగు పడింది. దీంతో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ



పూజలో పాల్గొన్న భజరంగ్ దళ్ సభ్యులు

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ నల్లగొండ జిల్లా కన్వీనర్ ఎలిజాల నర్సింహ, బీజేపీ మండల అధ్యక్షులు బొడిగె సాంబశివగౌడ్, చెనగోని శివగౌడ్, పగిళ్ల సాయి, రాశిక సాయికుమార్, బుర్రి నాని, రాజ్ తరుణ్, గోపి, విశాల్, అరవింద్, సాయి కుమార్, కార్తీక్, పవన్, బన్నీ, శివ పాల్గొన్నారు.

కేతావత్ మోత్య మృతి బాధాకరం

చందంపేట: చందంపేట మండలం యాపలపాయతండాకు చెందిన కేతావత్ మోత్య మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మోత్య హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కాగా.. పోలేపల్లి స్టేజీ వద్ద మోత్య మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కేతావత్ శంకర్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

ఇళ్ల క్రమబద్ధీకరణ ఎప్పుడో..

- నందికొండలో 58, 59 జీఓ కింద దరఖాస్తు చేసుకున్న 2,331 మంది
- పూర్తయిన 480 ఇళ్ల రిజిస్ట్రేషన్
- అధికారుల బదిలీ అనంతరం ఆగిన దరఖాస్తుల విచారణ

నాగార్జునసాగర్: గత అసెంబ్లీ ఎన్నికల ముందు నిలిచిపోయిన నందికొండ వాసుల ఇళ్ల క్రమబద్ధీకరణ ఎప్పుడు పూర్తి చేస్తారోనని కాలనీ వాసులు ఎదురు చూస్తున్నారు. సగం ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తికాగా మరో సగం ఇళ్లు మిగిలిపోయాయి. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని ఇళ్లు నిర్మాణం చేసుకున్న పేదలందరికీ సొంత ఇంటి దారులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ 58, 59 జారీ చేసింది. ఈ జీఓ ప్రకారం రెండవ దఫాలో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం గడువు ఇచ్చింది. నందికొండలో 58 జీఓ కింద 943 మంది దరఖాస్తు చేసుకోగా, 59జీఓ ప్రకారం 1,388 దరఖాస్తు చేసుకున్నారు. 58 జీఓ ప్రకారం 120గజాల వరకు ఇళ్లు ఉంటే ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తుంది. అంతకు మించి స్థలాల్లో ఇళ్లు ఉన్నవారి కోసం 59 జీఓ జారీచేసింది. దీని ప్రకారం మార్కెట్ రేట్‌ను నిర్ణయించి ప్రభుత్వం డిమాండ్ నోటీస్ పంపుతుంది. మూడు విడతల్లో నిర్ణయించిన రేటు ప్రకారం చాలానా ద్వారా చెల్లించాలి. ఒకేసారి చెల్లిస్తే 5శాతం రిబేట్ ఇచ్చారు. 120 గజాల నుంచి 200 గజాలు ఉంటే మార్కెట్ ధరలో 25శాతం, 201 నుంచి 300 గజాలు ఉంటే 50శాతం, 301 నుంచి 500 గజాల వరకు 75శాతం, ఆపై స్థలాలకు 100 శాతం ధర చెల్లించాల్సి ఉంటుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల ముందు సుమారుగా 480 ఇళ్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. ఎలక్షన్ కమిషన్ రెండేళ్ల సర్వీసు నిండి సొంత జిల్లాల్లో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులను బదిలీ చేసింది. ఈనేపథ్యంలో నందికొండ మున్సిపాలిటీలో ఇళ్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుల విచారణ ఆగింది. ఉప ఎన్నికల తర్వాత మిర్యాలగూడ ఆర్డీఓతోపాటు, పెద్దవూర, అనుముల, నిడమనూరు, త్రిపురారం, తిరుమలగిరి(సాగర్) మండలాల తహసీల్దార్‌లను విచారణకు నందికొండకు వేశారు. 58 జీఓ కింద 520 దరఖాస్తులను విచారణ చేశారు. ఇందులో 419 దరఖాస్తుల సమాచారాన్ని కలెక్టర్ లాగిన్‌కు అప్‌లోడ్ చేశారు. 59జీఓ కింద 850 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి కలెక్టర్ లాగిన్‌లోకి పంపినట్లు సమాచారం. ఇందులో 40మందికి నోటీసులు కూడా జారీ అయ్యాయి. 10మంది పూర్తి స్థాయిలో చలానా కట్టి ముగ్గురు రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారు. 809 దరఖాస్తులు కలెక్టర్ దగ్గర పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.



హిల్‌కాలనీ వ్యూ

సర్వే పూర్తయిన వారి ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయాలి



కొంత మందికి ఇళ్లు సొంతం అయ్యాయి. మరికొంతవి మిగిలిపోయాయి. దరఖాస్తులు చేసుకోగా అధికారులు సర్వే పూర్తి చేశారు. సర్వే పూర్తయిన వారికి డిమాండ్ నోటీసులు ఇచ్చి నగదు చెల్లించిన వారికి రిజిస్ట్రేషన్లు చేయాలి.

– భాస్కర్, హిల్‌కాలనీ

ఇటీవల క్రమబద్ధీకరణకు ఆదేశాలు..

అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ, గ్రామపంచాయతీల్లో ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారి ప్లాట్లు క్రమబద్ధీకరించేందుకు ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో 58, 59 జీఓల ద్వారా చేసుకున్న దరఖాస్తులు పరిశీలించేందుకు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విచారణ పూర్తికాని దరఖాస్తుల విచారణ చేయడంతో పాటు విచారణ పూర్తి అయిన వారి ఇళ్ల నివాసితులకు డిమాండ్ నోటీసులు జారీ చేస్తే చెల్లించాల్సిన నగదును చాలానా రూపేనా చెల్లించి రిజిస్ట్రేషన్లు చేయించుకోనున్నారు. ఈమేరకు ప్రభుత్వానికి సుమారుగా నందికొండ నుంచి రూ.15కోట్ల మేర ఖజానాకు సమకూరనుంది.

పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాల అందజేత

త్రిపురారం: గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని త్రిపురారం ఎంపీడీఓ విజయకుమారి అన్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా త్రిపురారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు బుధవారం ఎంపీడీఓ విజయకుమారి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వీధులు పరిశుభ్రంగా ఉండేందుకు స్థానికులు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో త్రిపురారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కొడిరెక్క రాజేంద్ర కుమార్, రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఎంపీడీఓ విజయకుమారి

చే గువేరా నేటి యువతకు ఆదర్శం



చే గువేరా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హాలియా: చే గువేరా నేటి యువతకు ఆదర్శమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ సంఘం ఆధ్వర్యంలో బుధవారం హాలియా పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో చే గువేరా వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు అండగా నిలిచి వారి పక్షాన అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిన ఘనత చే గువేరాదేనన్నారు. కార్యక్రమంలో నాగార్జున సాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు చందు, జానీ, వర్షిత్, ఈశ్వర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాన్షీరాం

హాలియా: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాన్యవార్ కాన్షీరాం అని ధర్మ స్టూడెంట్ యూనియన్ నల్లగొండ జిల్లా కన్వీనర్ పెరిక సురేష్ అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం హాలియా పట్టణంలో కాన్షీరాం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. రాజకీయాల్లో పెను మార్పుల కోసం కృషి చేసి, దళితులు, బీసీలకు సముచిత స్థానం దక్కేలా తుది శ్వాస వరకు కాన్షీరాం పోరాడారన్నారు. రాష్ట్రంలోని బీసీ, ఎస్టీ, ఎస్సీ విద్యార్థులకు ఉన్నతమైన విద్యా విధానాలు అమలు చేయాలని, లేనిపక్షంలో పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తెలపాటి అన్నమయ్య, ఆడెపు సిద్ధు, తరుణ్, శంకర్, చందు పాల్గొన్నారు.



హాలియాలో కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కన్వీనర్ సురేష్

అవంతీపురంలో అక్షరాభ్యాసం

మిర్యాలగూడ అర్బన్: మండలంలోని అవంతీపురం సరస్వతీ దేవాలయంలో మూల నక్షత్రం సందర్భంగా బుధవారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ శరత్‌బాబు దంపతులు, బొప్పన రామ కోటేశ్వర్ రావు, ఈఓ కాటూరి రామచంద్ర ప్రసాద్, జయశంకర్, రామ్మూర్తి, శ్రీనివాస్, గోవిందు, వెంకయ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.



అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న పురోహితులు

ప్రభుత్వ విద్యారంగ బలోపేతమే ధ్యేయం



అభ్యర్థులు హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో డీఎస్సీ – 2024కు ఎంపికైన 144 మంది అభ్యర్థులు నియామకపత్రాలు అందుకునేందుకు హైదరాబాద్‌కు బుధవారం బయలుదేరారు. ఈ సందర్భంగా వారు వెళ్లే వాహనాలను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్, ఎంఈఓలు బాలాజీనాయక్, వెంకన్న, రవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శత జయంతి ఉత్సవాలు నిర్వహించాలని వినతి



మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పున్న అంజయ్య

రామగిరి(నల్లగొండ): తొలితరం సినిమా హీరో టి.ఎల్.కాంతారావు శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించాలని కోరుతూ నల్లగొండ ఫిల్మ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య బుధవారం మంత్రి కోమటిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కోదాడ మండలం గుడిబండలో 1923 నవంబర్ 16న జన్మించిన కాంతారావు సుమారు 450 పైగా చిత్రాల్లో విలక్షణ పాత్రల్లో నటించి ప్రేక్షకుల అభిమానాలను పొందారని అన్నారు.

స్మరించుకోవడమే అమరులకు దక్కే గౌరవం



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్: పేద ప్రజల హక్కుల కోసం పోరాడి కడవరకూ ఎర్రజెండా బిడ్డగా బతికిన కమ్యునిస్టులను స్మరించుకోవడమే వారికి దక్కే గౌరవమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో నిర్వహించిన సీపీఎం సీనియర్ నాయకుడు బనావత్ దీప్లానాయక్ సంతాప సభలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలపై గిరిజనులందరినీ సమీకరించి వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి దీప్లానాయక్ అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, నాయకులు మంగారెడ్డి, రామ్మూర్తి, భద్యానాయక్, హనుమానాయక్, వేణుధర్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వర్‌రావు, శ్రీను, రఘు, దత్తునాయక్ పాల్గొన్నారు.

ఎంబీసీ ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

హుజూర్‌నగర్ : చింతలపాలెం మండలంలోని వెల్లటూరు వద్ద నిర్మించనున్న వెల్లటూరు ఎంబీసీ ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలని భూనిర్వాసిత రైతులు కోరారు. ఈమేరకు బుధవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఈ ఎంబీసీ లిఫ్ట్ వల్ల చిన్న, సన్న కారు రైతులకు ఉన్న కొద్దిపాటి భూములు కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. రెండు కార్లు పంట పండే ఎంతో విలువైన భూములను కోల్పోయి తాము నిరాశ్రయులు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూనిర్వాసిత రైతులను సంప్రదించకుండా ఏర్పాటు చేసే ఈ లిఫ్ట్ నిర్మాణాన్ని నిలిపివేసి రైతులకు ఆదుకోవాలని కోరారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో ఆరుగురికి చోటు



గోపినాయక్



దామోదర్‌రెడ్డి



భగవాన్‌నాయక్



రవీందర్‌రెడ్డి



వెంకటయ్య



మోహన్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్: పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో మిర్యాలగూడ ప్రాంతం నుంచి ఆరుగురికి చోటు దక్కింది. హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర కమిటీ నియామకంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా గుగులోతు గోపినాయక్, దామోదర్‌రెడ్డి, భగవాన్‌నాయక్, గుర్రం రవీందర్, నాయని వెంకటయ్య, మోహన్‌రెడ్డిలను తీసుకున్నారు. ఈ సందర్భంగా తమ ఎంపికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నేతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

వరి పంటల పరిశీలన

అడవిదేవులపల్లి: మండలంలోని జిలకరకుంటతండాలో వరి పొలాలను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దేవ్‌సింగ్‌నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వరి చేనులో ఆకు చుట్టు పురుగు ఉధృతి అధికంగా ఉందని, దాని నివారణకు ఇండాక్సార్బ్ 200 ఎంఎల్ ఒక ఎకరానికి, ఆమామిక్టిన్ బెంజోయేట్ 200 గ్రాములు ఒక ఎకరానికి పిచికారీ చేసుకోవాలన్నారు. నత్రజని ఎరువులు వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలని తెలిపారు. ఆయన వెంట ఏఈఓలు తదితరులున్నారు.



వరి పైరును పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దేవ్‌సింగ్‌నాయక్

పతకాలు సాధించిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలి

రామగిరి (నల్లగొండ): క్రీడల్లో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి వారికి డీఎస్సీలో ఉద్యోగాలు ఇవ్వాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ పాల్వాయి రవి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నల్లగొండలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫాం 3,4 అండర్–17,19 యూనివర్సిటీ, ఇంటర్ లెవెల్‌లో మెడల్, సర్టిఫికెట్ సాధించిన వారికి 2 శాతం రిజర్వేషన్ కల్పించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు కల్పించాలని మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేశామన్నారు. డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఈ రిజర్వేషన్, ఫాం 3,4 నిబంధనలు వర్తింపజేయాలన్నారు. ఈ సమావేశంలో రాచకొండ రమేష్, శివ, సిరాజ్ విష్ణు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవి

సరస్వతీ దేవిగా కనకదుర్గమ్మ



దేవరకొండ: సరస్వతీదేవి అలంకరణలో అమ్మవారు



దేవరకొండ: కుంకుమార్చన చేస్తున్న మహిళలు



కొండమల్లేపల్లి: వాసవీ మాత ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న భక్తులు



డిండి: అమ్మవారికి హారతి ఇస్తున్న భక్తులు



హాలియా: చండీయాగం నిర్వహిస్తున్న అర్చకులు



అడవిదేవులపల్లిలో మహా సర్వసతీదేవిగా..



మిర్యాలగూడ: అవంతీపురం సరస్వతీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



పెద్దవూరలోని శ్రీకోదండరామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి



హాలియా: మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనుపమారెడ్డి